క్లుప్తంగా

యూనిఫాం అందజేత



నెల్లూరు సిటీ: రూరల్ మండలంలోని సౌత్‌మోపూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వర్షిత సీడ్స్ అధినేత కేతి ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులు రూ.25 వేలతో యూనిఫాంను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు పముజల దశరథరామయ్య, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నెల్లూరు(బృందావనం): గురుపూర్ణిమ మహోత్సవాల్లో భాగంగా పద్మావతినగర్‌లోని శ్రీసాయిదర్బార్ అద్దాల మందిరం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు మెగా ఉచిత నేత్ర శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అడిషనల్ డీఎంహెచ్‌ఓ తనిఖీలు

నెల్లూరు(అర్బన్): మాదక ద్రవ్యాల అలవాటును మాన్పించేందుకు కృషి చేస్తున్న స్థానిక పొదలకూరు రోడ్డులోని నవజీవన్ అనే స్వచ్ఛంద సంస్థ కార్యాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు తీసుకుంటూ ఆ సంస్థలో నమోదైన వారి వివరాలను ఆరాతీశారు. వారికి మెరుగైన వైద్య సేవలందించాన్నారు. ఇలాంటి వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మంత్రిని కలిసిన జర్నలిస్టు నాయకులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణను నగరంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు కలిశారు. కలెక్టరేట్ సమీపంలో మహబూబ్‌ఖాన్ పార్కులో శిథిలావస్థకు చేరుకున్న ప్రెస్‌క్లబ్ భవన్‌కు తక్షణమే మరమ్మతులు చేయించాలని విన్నవించారు. వివిధ సమస్యలపై అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వల్లూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ



విద్యార్థినికి పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నెల్లూరు సిటీ: సౌత్‌మోపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగ్‌లను శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పముజుల ప్రదీప్, పముజుల దశరథరామయ్య, ఎంపీటీసీ రాపూరు చెంచమ్మ, సర్పంచ్ పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

• రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో సుమారు రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్లు, కల్వర్టు పనులకు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. నేతలు ఆరవ శ్రీనివాసులు, కుక్కలూరు రాఘవేంద్రరావు, హృదయ్‌కుమార్, వేల్పుల అజయ్ పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే జైలుశిక్ష



మాట్లాడుతున్న సివిల్ జడ్జి వాణి

నెల్లూరు(టౌన్): కళాశాలల్లో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే ఆరునెలలు జైలుశిక్ష విధిస్తారని, రూ.1,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుదని సీనియర్ సివిల్ జడ్జి వాణి తెలిపారు. నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ బారిన పడిన సహాయం కోసం ఎవరిని సంప్రదించాలో కళాశాల యాజమాన్యం కరపత్రాల ద్వారా తెలియజేయాలన్నారు. కళాశాలలో ర్యాగింగ్ జరిగితే యాజమాన్యం, ప్రిన్సిపల్ బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, హెచ్‌ఓడీ డాక్టర్ మురళి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని బాలికల బాలసదన్‌లో విద్యార్థులకు శుక్రవారం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య, లీలాకృష్ణయాదవ్, ఉమా మహేశ్వరి, మాధవరాజు, జయరామరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు.. ప్రజలకు కష్టాలు

- నూతన ఈఈకి సమస్యల స్వాగతం
- టౌన్ డివిజన్ పరిధిలో అర్ధరాత్రి వేళల్లో సరఫరాలో అంతరాయాలు
- సకాలంలో స్పందించని సిబ్బంది
- దృష్టి సారించాలని విన్నపాలు

టౌన్ డివిజన్ పరిధిలో..
విద్యుత్ సెక్షన్ కార్యాలయాలు : 12
అన్ని రకాల సర్వీస్‌లు : 2,56,000



వెంకటేశ్వరపురంలోని విద్యుత్ సబ్‌స్టేషన్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నెల్లూరు నగరంలో విద్యుత్ వినియోగదారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొంత కాలంగా అప్రకటిత విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయి. సరఫరా ఎప్పుడు నిలిచిపోతుందో తెలియని పరిస్థితి. టౌన్ డివిజన్ పరిధిలో ఇంకా అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు టౌన్ ఈఈగా నూతనంగా పదవీ బాధ్యతలు తీసుకున్న శ్రీధర్ వీటిపై దృష్టి సారించాల్సిన అవసరముంది.

ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు టౌన్ డివిజన్ పరిధిలో 12 విద్యుత్ సెక్షన్ కార్యాలయాలున్నాయి. గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమలకు సంబంధించి 2,56,000 వేల సర్వీసులున్నాయి. వీటిలో గృహ విద్యుత్ సర్వీసులే అధికం. కొందరు సిబ్బంది వినియోగదారులకు సేవలందించడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆరోపణలున్నాయి. పలు ప్రాంతాల జనం నిత్యం సరఫరాలో అంతరాయాలతో అల్లాడిపోతున్నారు. అర్ధరాత్రి వేళల్లో గంటలపాటు సరఫరా నిలిచిపోతోంది. ఈ విషయం తెలిసినా సిబ్బంది సకాలంలో స్పందించడం లేదని ఉన్నతాధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు అందాయి.

పట్టించుకోకుండా..

వినియోగదారుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఈఈ దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి. నగరంలో ఎప్పుడుపడితే అప్పుడు సరఫరా నిలిచిపోతోంది. కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళల్లో, మరికొన్ని చోట్ల పగటి సమయంలో ఈ పరిస్థితి ఉంది. దీనికి లో ఓల్టేజీ, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ లోపం, సెక్షన్లు పోవడం, ఫీజులు పోవడం, వైర్లు తెగిపోవడం, సిబ్బంది నిర్లక్ష్యం ఇలా అనేకం కారణాలు కావొచ్చు. విద్యుత్ సంస్థ నిబంధనలను కొందరు అధికారులు పట్టించుకోకుండా ఉంటున్నారనే విమర్శలున్నాయి.

ఏం చేస్తున్నారంటే..

ఏపీఎస్పీడీసీఎల్ నిబంధనల ప్రకారం విద్యుత్ సంస్థలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి. వినియోగదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి. సరఫరాలో సమస్యలు తలెత్తితే నిర్ణీత సమయంలోపు పునరుద్ధరించాలి. వినియోగదారుల నుంచి విద్యుత్ బిల్లులకు చెందిన నగదు వసూలు చేయకూడదు. కొందరు సిబ్బంది చిన్న పనికి కూడా వినియోగదారుల నుంచి డబ్బు డిమాండ్ చేస్తున్నారు. నగదు ఇవ్వకపోతే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోవడం లేదు. మార్గదర్శకాలను పెడచెవిన పెట్టి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. నూతన ఈఈ ఈ అంశాలపై దృష్టి సారించి డివిజన్‌ను గాడిలో పెట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఈ విషయాలపై కూడా..

నూతన సర్వీసు కోసం రూ.వేలను అక్రమంగా వసూలు చేయకుండా వినియోగదారులే స్వయంగా సంబంధిత కార్యాలయంలో నగదు చెల్లించేలా చూడాలి. బిల్లుల చెల్లింపు విధానం మారింది. దీనిపై అవగాహన కల్పించాలి. సైబర్ నేరగాళ్లు వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయంపై సదస్సులు నిర్వహిస్తే మేలు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



విద్యుత్ శాఖలో నెల్లూరు టౌన్ డివిజన్ పరిధిలో సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందితే వెంటనే విచారణ చేయిస్తాం. మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం.

– శ్రీధర్, ఈఈ, నెల్లూరు టౌన్

రూరల్ డీఎస్పీ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాసరావు

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు రూరల్ డీఎస్పీగా ఘట్టమనేని శ్రీనివాసరావు శుక్రవారం స్థానిక మూలాపేటలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఎస్పీ జి.కృష్ణకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసరావు 1991 బ్యాచ్ ఎస్సై. గతంలో కృష్ణపట్నం పోర్టు సీఐగా, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. తిరుపతి పీటీసీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో నెల్లూరు రూరల్ డీఎస్పీగా నియమితులయ్యారు.

ఎస్పీ దృష్టికి ఎస్సీ, ఎస్టీల సమస్యలు



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెంకయ్య తదితరులు

నెల్లూరు(క్రైమ్): ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎస్పీ జి.కృష్ణకాంత్ దృష్టికి తీసుకెళ్లినట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య తెలిపారు. ఆయన శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల ఫిర్యాదులపై క్షేత్రస్థాయి సిబ్బంది వేగంగా స్పందించేలా చూడాలని కోరారు. శాలువా కప్పి సన్మానించారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కట్టేటి మోహన్‌కృష్ణ, జిల్లా అధ్యక్షుడు బల్లి వెంకయ్య, యువజన విభాగం అధ్యక్షుడు శరత్, తులసీ తదితరులు ఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు.

• ఎస్పీ కృష్ణకాంత్‌ను కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, డివిజన్ కార్యదర్శి నరసాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్పాస్టిక్ సెంటర్‌కు వస్తువుల వితరణ



విద్యాసామగ్రి అందజేస్తున్న దృశ్యం

నెల్లూరు(అర్బన్): నగరంలోని మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న రెడ్‌క్రాస్ ఎంఎస్‌ఆర్ స్పాస్టిక్ సెంటర్‌కు కాశీ సుబ్రహ్మణ్యం, సంధ్య దంపతులు రూ.50 వేల విలువ చేసే పరికరాలను శుక్రవారం అందజేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా మేనేజింగ్ కమిటీ మెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఎస్‌ఆర్ సంస్థ అధినేత సీతారామారావు, స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపల్ గురునాథం, ఫ్రైడ్ క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షుడు అనిరుధ్, రెడ్‌క్రాస్ సెక్రటరీ మస్తానయ్య, కో–కన్వీనర్ బలరామయ్యనాయుడు పాల్గొన్నారు.

శాకంబరిగా కన్యకా పరమేశ్వరి దర్శనం



ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

నెల్లూరు(బృందావనం): ఆషాడమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా నగరంలో స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీవాసవీమాత శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అలంకారోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. మూడు వేల కిలోల కూరగాయలు, 300 కిలోల వివిధ రకాల ఫలాలు, 200 కిలోల పుచ్చకాయలు, 500 కిలోల కరివేపాకుతో ఆలయాన్ని తీర్చిదిద్దారు. అమ్మవారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులకు 11 రకాల ప్రసాదాలను వితరణ చేసినట్లు నెల్లూరు సిటీ వాసవి క్లబ్ నిర్వాహకులు తెలిపారు.



ఆలయంలో భక్తులు

ఓపెన్ స్కూల్స్‌లో ప్రవేశాలు పెంచాలి

• డీఈఓ రామారావు



మాట్లాడుతున్న డీఈఓ

నెల్లూరు(టౌన్): జిల్లాలోని ఓపెన్ స్కూల్స్‌లో ప్రవేశాలను పెంచాలని డీఈఓ పీవీజే రామారావు తెలిపారు. పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఓపెన్ స్కూల్స్‌కు సంబంధించి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 – 25 విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ అభ్యాసకుల కోసం ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ డీఈఓలు, ఓపెన్ స్కూల్ సమన్వయకర్తలు, ఎంఈఓలు, జిల్లా కో–ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాల రాక నేడు

నెల్లూరు సిటీ: మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి శనివారం నగరానికి రానున్నారు. మినీబైపాస్ రోడ్డులోని తన కార్యాలయంలో సాయంత్రం 4.30 నుంచి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సర్వజన ఆస్పత్రిలో ఒకేచోట వైద్యపరీక్షలు

నెల్లూరు(అర్బన్): నగరంలోని ప్రభుత్వ పెద్దాస్పత్రి (సర్వజన ఆస్పత్రి)లో రోగులకు అవసరమైన రక్త, ఇతర వైద్యపరీక్షలు ఒకేచోట అందేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. గతంలో రక్తపరీక్షలు, యూరిన్, స్కానింగ్ ఇలా పరీక్షలు పాత ఆస్పత్రిలో కొన్ని, కొత్త భవనంలో కొన్ని ఉండేవి. ఈ నేపథ్యంలో మైక్రోబయాలజీ, పెథాలజీ, బయోకెమిస్ట్రీ పరీక్షలను కేంద్రీయ పరీక్ష కేంద్రం (సెంట్రల్ ల్యాబ్) భవనానికి మార్చారు. శుక్రవారం నాటికి ఇవన్నీ ఒకేచోటుకు చేరుకున్నాయి. మూడంతస్తుల నూతన భవనంలో ప్రస్తుతం సీటీ స్కానింగ్, ఎంఆర్‌ఐ, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఇతర అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు అందుతున్నాయి. బ్లడ్‌బ్యాంక్‌ను మార్చాల్సి ఉంది. ఇదిలా ఉండగా రోగులకు సరిపడా కుర్చీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై సమావేశం

నెల్లూరు(బృందావనం): సెప్టెంబర్ 7 నుంచి 11వ తేదీ వరకు వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై ఆదివారం ఉదయం 10.30 గంటలకు ట్రంకురోడ్డు శివాజీ సెంటర్‌లోని టీవీఎస్ కల్యాణ సదన్‌లో సమావేశం జరుగుతుందని విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సమితి అధ్యక్షుడు పిట్టి సత్యనాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి కావాల్సిన వసతులు, సౌకర్యాలను సమావేశంలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వారు తెలిపారు. సమితిలో క్రియాశీలక బాధ్యతలు స్వీకరించాలని అనుకున్న వారు 80081 70088, 92464 30089, 94402 75274 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు పోటీలు రేపు

నెల్లూరు(బృందావనం): శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మినీబైపాస్ రోడ్డు దగ్గర ఇస్కాన్‌సిటీలోని ఇస్కాన్ మందిరంలో ఈనెల 4వ తేదీన విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తున్నట్లు నెల్లూరు ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు డాక్టర్ సుఖదేవ్‌స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సరీ స్థాయి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, భగవద్గీత శ్లోకాలు, కలరింగ్, జన్మాష్టమి గ్రీటింగ్ కార్డుల తయారీ విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గలవారు 88866 63140, 96876 32229 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని డీఎ స్టార్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ గౌతమి నగర్ ఫీడర్‌లో మరమ్మతులు, లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ఈఈ ఎం.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని నేతాజీ నగర్ ఒకటో వీధి నుంచి 7వ వీధి వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

'ఆలయ ప్రతిష్ట దెబ్బతినకూడదు'



మాట్లాడుతున్న ద్వారకానాథ్, చిత్రంలో పాలకమండలి సభ్యులు

- 18న సర్వసభ్య సమావేశం
- కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలక మండలి గౌరవాధ్యక్షుడు ద్వారకానాథ్

నెల్లూరు(బృందావనం): '130 సంవత్సరాల చరిత్ర కలిగిన నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినకూడదు. అందుకే మేము తగ్గుతున్నాం. ఎవరి బెదిరింపులకు భయపడి కాదు.' అని ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నేత, దేవస్థానం పాలకమండలి గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం నవాబుపేటలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణంతోపాటు నిధుల వినియోగానికి సంబంధించి ఆర్థిక వ్యవహారాలను సభ్యులకు వివరించేందుకు ఈనెల 18న ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని సుమారు నాలుగు వేలమంది సభ్యులతో అమ్మవారి సన్నిధిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం జరిగిన ఘటనలు దురదృష్టకరమన్నారు. ఆయన పాలకమండలి అధ్యక్షుడు శ్రీరాం సురేష్ మాట్లాడుతూ 2017 సంవత్సరం నుంచి ఈ ఏడాది 2024 సంవత్సరం వరకు దేవస్థానం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశానన్నారు. ఎవరి ఒత్తిళ్లకు భయపడేది లేదన్నారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు సోమిశెట్టి రమేష్, వొమ్మిన మురళి, జ్యోతి ప్రసాద్, కల్యాణి, మేడా కామేశ్వరరావు, పేర్ల జనార్దన్, ఆర్వేటి ఫణీంద్ర, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ దోపిడీ అడ్డుకట్టకు డిమాండ్



మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

నెల్లూరు(బారకాసు): ఫీజుల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీని అరికట్టాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లవరపు అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లూరులోని జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. కేంద్ర నిధులతో ప్రతి నియోజకవర్గంలో మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో వసతులు కల్పించాలన్నారు. విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘానికి చెందిన మహంత్‌రెడ్డి, తేజ, వినయ్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి



ప్రతిభ చూపిన విద్యార్థులతో నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు కేతా సుబ్బారావు కోరారు. ఏవీకే ఫౌండేషన్, కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ దగ్గర ఉన్న శ్రీసిద్ధేంద్రయోగి కూచిపూడి కళాక్షేత్రంలో శుక్రవారం నృత్య గురువులు డేగల సాంబశివరావు, జి.విశ్వేశ్వరప్రసాద్‌ల పర్యవేక్షణలో శాస్త్రీయ నృత్య పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎం.గోవర్ధన్, విశ్వేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి (ఎంహెచ్‌ఓ) డాక్టర్ చైతన్యరెడ్డి శుక్రవారం స్థానిక ధనలక్ష్మీపురం, నారాయణ వైద్యకళాశాల రోడ్డు, ఆకుతోట, అపోలో ఆస్పత్రి రోడ్డు, ముత్తుకూరు రోడ్డు, ఆత్మకూరు బస్టాండ్, కూరగాయల మార్కెట్ ప్రాంతం, మద్రాస్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వాహనాల ద్వారా తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్, సున్నం చల్లాలని సిబ్బందిని ఆదేశించారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని ఏవైఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చేమూరు రవికుమార్ మాదిగ అన్నారు. నగరంలోని వీఆర్సీ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మస్తాన్, శూలయ్య, ప్రభాకర్, చరణ్ పాల్గొన్నారు.

5 నుంచి శ్రావణమాస మహోత్సవాలు



ఆహ్వానపత్రికలను ఆవిష్కరించిన నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): నగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 5 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు శ్రావణమాస మహోత్సవాలు జరుగుతాయని ఆలయానికి చెందిన రత్నం జయరామ్, కార్యనిర్వహణాధికారి జె.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఉత్సవాల ఆహ్వానపత్రికలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలోని అనివెట్టి మండపంలో ఆవిష్కరించారు. మూడు శుక్రవారాలు సామూహిక లక్ష కుంకుమార్చన జరుగుతుందన్నారు. ఆసక్తి గల భక్తులు రూ.600 చెల్లించి తమ గోత్రనామాలు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



అవగాహన కల్పిస్తున్న అధికారులు



ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



గుడిపల్లిపాడులో వారోత్సవాలు

నెల్లూరు సిటీ: బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. రూరల్ పరిధిలోని గాంధీ నగర్ సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ సుజాత, ఏఎన్‌ఎం ఝాన్సీ, అంగన్‌వాడీ కార్యకర్తలు లీలావతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌మోపూరులో..

రూరల్ మండలంలోని సౌత్‌మోపూరు సెక్టార్ దేవరపాళెం పంచాయతీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం సీడీపీఓ అన్నపూర్ణ ఆధ్వర్యంలో వారోత్సవాలు జరిగాయి. ఆమె మాట్లాడుతూ బిడ్డకు ఆరునెలలు వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగలక్ష్మీదేవమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు సుమలత, గుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

• నెల్లూరు(అర్బన్): బిడ్డ శారీరక ఎదుగుదలకు తల్లిపాలే శ్రేష్టమని అంతకు మించిన ప్రత్యామ్నాయం లేదని ఐసీడీఎస్ సీడీపీఓ అన్నపూర్ణమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని కోటమిట్ట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అంటూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ కో–ఆర్డినేటర్ తిరుపతయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, ఏఎన్‌ఎం సుజన, అంగన్‌వాడీ కార్యకర్త వాణి, ఆశా కార్యకర్తలు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

• నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురం, బర్మాషెల్‌గుంట ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం వారోత్సవాలు జరిగాయి. సూపర్‌వైజర్ లక్ష్మీరాజ్యం పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మాధవి, మాధవీలత, శ్యామల, రాధమ్మ, అరుణకుమారి, శైలజ, మల్లెమ్మ, ఫాతిమా పాల్గొన్నారు.

• నవాబుపేట సెక్టార్ పరిధిలోని గుడిపల్లిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొని అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు హైమావతి, నీరజ, సుభాషిణి పాల్గొన్నారు.